28-02-2025
శుక్రవారం
మల్కాజిగిరి
jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 162 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



- హైదరాబాద్ లో హెచ్ సీఎల్ కేఆర్ సీ క్యాంపస్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రతిరోజూ మేం బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఒయుల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోందని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా చెబుతున్నా. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా నిలిచామని అన్నారు.

# రైజింగ్ స్టేట్.. తెలంగాణ

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 27

దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు ఉందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇక హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయన్నారు.తాను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు చాలామందికి తెలియదు, ఇప్పుడు ప్రపంచం అంగీకరిస్తోందన్నారు సీఎం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారని గుర్తు చేశారు. ఉద్యోగ కల్పనలో నంబర్ వన్‌గా నిలిచామన్న ముఖ్యమంత్రి, ఈ విషయం గర్వంగా చెబుతున్నామన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..

...మిగతాది 2 లో

# ముగిసిన పోలింగ్.. 3న కౌంటింగ్



జయభేరి, హైదరాబాద్, విజయవాడ, ఫిబ్రవరి 27:

తెలుగు రాష్ట్రాల్లో గత రెండు నెలలుగా రాజకీయ హడావుడికి కారణం అవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఏపీలో మూడు, తెలంగాణ మూడు స్థానాలకు పోలింగ్ జరిగింది. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఏపీలో వైసీపీ పోటీ చేయకపోవడంతో టీడీపీ ప్రధానంగా పోటీ లో ఉంది. తెలంగాణలో బీజేపీ మూడు స్థానాల్లో పోటీ చేయగా..కాంగ్రెస్ ఒక్క స్థానంలో పోటీ చేసింది. ఏపీలో రెండు గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. గ్రాడ్యుయేట్ స్థానాలకు టీడీపీ అభ్యర్థులను బరిలో నిలబెట్టారు. టీచర్ స్థానానికి ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు మద్దతు ప్రకటించారు. గుంటూరు, కృష్ణా ఉమ్మడి జిల్లాల నుంచి టీడీపీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఉభయగోదావరి జిల్లాల అభ్యర్థిగా రాజశేఖరం పోటీ చేశారు. వైసీపీ ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయలేదు. దాంతో తెలుగుదేశం పార్టీతో ఇతర అభ్యర్థులు పోటీ పడ్డారు. బరిలో భారీగా అభ్యర్థులు నిలిచిన

...మిగతాది 2 లో

# భారత రత్న వస్తుంది



జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 27:

హిందూపురం ఎమ్మెల్యే, హీరో నందమూరి బాలకృష్ణ మళ్లీ ఫైర్ అయ్యారు. ఇటీవల బాలకృష్ణ ఫైర్ తగ్గిందిలే అనుకుంటున్న సమయంలో మళ్లీ తన ప్రతాపం చూపారు. అది కూడా తనతో ఫోటోతో దిగిన వారిని ఉద్దేశించి ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అసలేం జరిగిందంటే..దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్వగ్రామం నిమ్మకూరన్న విషయం అందరికీ తెలిసిందే. కృష్ణా జిల్లాలోని నిమ్మకూరుకు గురువారం బాలకృష్ణ వెళ్లారు. అక్కడ తన స్నేహితులతో సరదాగా మాట్లాడారు. అలాగే అభిమానులను పలకరించారు. బాలకృష్ణ స్వగ్రామానికి వచ్చినట్లు సమాచారం అందుకున్న ఇతర గ్రామాలకు చెందిన వారు కూడా అక్కడికి వెళ్లారు. సాధరణంగా బాలకృష్ణ మనస్తత్వం చిన్నపిల్లాడిలా ఉంటుందని ఆయన సన్నిహితులు

...మిగతాది 2 లో



# ఏపీ బడ్జెట్ కసరత్తు

జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 27:

**ఏపీ బడ్జెట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ బడ్జెట్‌కు ముఖ్య లక్ష్యం రాష్ట్ర GSDP వృద్ధి రేటు 15 శాతం సాధించడం, 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడమే. ఇందుకోసం మూలధన వ్యయాన్ని పెంచుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తమ పథకాల అమలుకు తగినంత నిధులు కేటాయించడమే కాకుండా, వాటి ఆర్థిక ప్రభావాన్ని సమీక్షించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోంది.**

సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0, సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ కీలకమైనవి. వీటిలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు. మరికొన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఈ హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా, సంక్షేమ పథకాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

...మిగతాది 2 లో

# మోడీతో కలిసి మాపై కుట్రా

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:



తెలంగాణ రక్షణ కవచంగా ఉన్న బీఆర్ఎస్ పెద్ద కుట్ర జరుగుతోందని ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగానే సంబంధం లేని కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఇందులో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటయ్యాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు కవిత. ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతీ విషయంలో కూడా బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డి కలిసి పనిచేస్తున్నారని అన్నారు. అందుకే ప్రతి విషయంలో కూడా బీజేపీ నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గరుండి కాపాడుతున్నారని విమర్శించారు. వాస్తవాలు బయట పెడుతున్న తమపై బీజేపీ నాయకులు విమర్శిస్తున్నారని వాపోయారు కవిత. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య భాగస్వామ్యం ఉందని నిన్నటి ప్రధాని, సీఎం భేటీతో బట్టబయలైందన్నారు.

...మిగతాది 2 లో

# 45 రోజులు వేడుకలు.. 66 కోట్ల పుణ్యస్నానాలు

2 లో

# న్యాయం చేయండి



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:

వివిధ కేసులతో పెండింగ్ లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మార్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బార్, భారత్ లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## రైజింగ్ స్టేట్.. తెలంగాణ

తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల జీడీపీ మారుస్తానని చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రెండుసార్లు దావోస్ టూర్‌లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు జరిగాయన్నారు. ఆనాడు తాను చెప్పిన మాటలు ఇప్పుడు అక్షరాలా సాధ్యమైందని నమ్ముతున్నట్లు చెప్పారు సీఎం. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదన్నారు. ఈ విషయం తాను చెప్పినప్పుడు కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశామన్నారు.రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నట్లు వివరించారు. ప్రపంచంలో అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించామన్నారు. అలాగే ప్రపంచంలో అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా 2025 సదస్సును ఘనంగా నిర్వహించామన్నారు.గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. 2.2 లక్షల మంది ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోందన్నారు. ఇక డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. పుష్కర కాలం కిందట హైదరాబాద్‌కు వచ్చిన హెచ్‌సీఎల్ అంచలంచెలుగా ఈ స్థాయికి ఎదిగిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

## భారత రత్న వస్తుంది

చెబుతుంటారు. అయితే నిమ్మకూరులో ఓపికగా అందరితో బాలకృష్ణ ఫోటోలు దిగారు. ఇక్కడే ఓ సంఘటన జరిగింది.సీనియర్ ఎన్టీఆర్ సతీమణి, బాలకృష్ణ తల్లి బసవతారకం స్వగ్రామం కొమరవోలు. బాలకృష్ణ నిమ్మకూరుకు వచ్చినట్లు తెలుసుకున్న కొమరవోలు గ్రామస్థులు బాలకృష్ణ వద్దకు వచ్చారు. వారి యోగక్షేమాలను బాలకృష్ణ అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఫోటోలు దిగేందుకు గ్రామస్థులు ఆసక్తి చూపారు. బాలకృష్ణ కూడా వారితో ఫోటోలు దిగారు. ఆ తర్వాత కొమరవోలు గ్రామస్థులు తమ గ్రామాన్ని పట్టించుకోండి అంటూ సూచించారు. ఇక అంతే బాలకృష్ణలో కోపం కట్టలు తెంచుకుంది. ఔను పట్టించుకోను.. ఫోటోలు దిగారు ఇక వెళ్లిపోండి.. అంతేకానీ ఇదేంటిది అంటూ బాలకృష్ణ ఫైర్ అయ్యారు.ఇలాంటి వాటిని తాను పట్టించుకోనని, తన స్నేహితులతో మాటలు కలిపారు బాలకృష్ణ. గతంలో పలుమార్లు అభిమానులను బాలకృష్ణ కొట్టిన ఘటనలు ఉన్నాయి. తన సమీపానికి ఎవరైనా వచ్చి విసిగిస్తే చాలు, బాలకృష్ణ ఉగ్రరూపం కనిపిస్తుంది. అయితే అదృష్టవశాత్తు తమను బాలకృష్ణ ఏమీ అనలేదని లేకుంటే.. ఇక అంతే అంటూ గ్రామస్థులు చర్చించుకోవడం విశేషం. ఈ పర్యటనలో బాలకృష్ణ కాస్త భిన్నంగా ప్రవర్తించారని నిమ్మకూరు ప్రజలు అంటున్నారు.వచ్చిన ప్రతి అభిమానితో బాలకృష్ణ ఫోటోలు దిగడం ఆశ్చర్యానికి గురి చేసిందని, కానీ కొమరవోలు వాసులు ఫోటోలు దిగి, అలా మాట్లాడడమే కోపానికి కారణమని వారు అంటున్నారు.అయితే బాలకృష్ణ బస చేసిన నివాసం వద్ద అభిమానులు భారీగా చేరుకున్నారు. దీనితో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. తన తల్లి స్వగ్రామస్థులు వచ్చిన సమయంలో బాలకృష్ణ అలా మాట్లాడకుండ ఉండాల్సింది అంటూ పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏదిఏమైనా నిమ్మకూరు టూర్‌లో మాత్రం లెజెండ్ హుషారుగా అభిమానులను పలకరించడం, అలాగే ఫోటోలకు ఫోజులు ఇవ్వడంతో స్థానిక అభిమానులు మాత్రం హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా స్థానిక మీడియా ప్రతినిధులతో బాలయ్య మాట్లాడుతూ.. తన తండ్రి సీనియర్ ఎన్టీఆర్ కు భారతరత్న వస్తుందని తెలిపారు.

## ఏపీ బడ్జెట్ కసరత్తు

రాజధాని అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో రూ.60,000 కోట్ల వ్యయంతో అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రూ.30,000 కోట్ల పైగా రుణాలకు హామీ తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సందర్భంగా దీనిపై మరింత క్లారిటీ ఇవ్వనుంది. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బడ్జెట్‌లో ముఖ్య ప్రాధాన్యత పొందనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఆర్థిక శాఖకు 28 శాఖల బడ్జెట్ సమీక్షలు పూర్తి కావడంతో, మంత్రులంతా తమ శాఖలకు అధిక నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మాత్రమే రూ.37,000 కోట్లు కోరగా, ప్రభుత్వం రూ.27,000 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ పూర్తి స్థాయి బడ్జెట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరిచేలా, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులకు సమతుల్యత కల్పించేలా ఉండబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి

## ముగిసిన పోలింగ్..


టీడీపీ ప్రదాన పార్టీగా బరిలో ఉంది. ఏపీలో అన్నిచోట్లా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే పలు చోట్ల అధికారులు టీడీపీకి మద్దతుగా పని చేశారన్న ఆరోపణలు వచ్చాయి. పోలింగ్ బూత్‌ల వద్ద స్లిప్పులు ఇచ్చే కేంద్రాల్లో ప్రచార పోస్టర్లు ఉంచారని.. నేరుగా ఓటర్లకు ఒక్కో ఓటుకు రూ. మూడు వేల చొప్పున పంచారని ఇతర అభ్యర్థులు ఆరోపించారు. మాజీ ఎంపీ హర్షకుమార్ కొన్ని వీడియోలను మీడియాకు పంపించారు. ఇలాంటి చిన్న చిన్న ఘటనలు మినహా మిగతా అంతా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చంద్రబాబు, లోకేష్ తాడేపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అరవై శాతానికిపైగా ఓటింగ్ నమోదయినట్లుగా తెలుస్తోంది. బ్యాలెట్ పేపర్ తో నిర్వహించిన ఓటింగ్ కావడంతో పూర్తి వివరాలు రావడానికి మరో రోజు పట్టవచ్చని భావిస్తున్నారు. తెలంగాణలో రెండు టీచర్, ఒక గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ బరిలో లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ కూడా ఒక్క గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలోనే పోటీ చేసింది. మిగతా రెండు టీచర్ ఎమ్మెల్సీలకు మిత్రపక్షాలకు మద్దతు ఇచ్చింది. ఆ ఒక్క స్థానంలో గెలిచి తీరాలని కాంగ్రెస్ , బీజేపీ గట్టిగా ప్రయత్నించాయి. పోలింగ్ కూడా జోరుగా సాగింది. అరవై శాతానికిపైగా ఓటింగ్ నమోదయ్యాయి. ఎక్కడా చిన్న చిన్న వివాదాలు కూడా తలెత్తకుండా పోలింగ్ ముగిసింది. మూడో తేదీన కౌంటింగ్ జరుగుతుంది. బ్యాలెట్ పేపర్లతో నిర్వహించిన ఎన్నిక కావడంతో కౌంటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా సాగనుంది. అదే సమయంలో గెలుపు లెక్క కూడా వేరుగా ఉంటుంది. పోలైన ఓట్లలో యాభై శాతం వస్తేనే ఎవరైనా గెలుస్తారు.లేకపోతే రెండో ప్రాధాన్యత ఓటును లెక్కించాల్సి ఉంటుంది.

## న్యాయం చేయండి

ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్ లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రెటరీ సారధ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్నంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేత్రుత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు. ఇప్పుడు ఎమ్మార్ ప్రాజెక్టుల విలువ కొన్నివేల కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. 2003లో గచ్చిబౌలిలో 535 ఎకరాల్లో బౌల్డర్ హిల్స్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం, ఎమార్ మధ్య ఒప్పందం జరిగింది. ఏపీఐఐసీ వాటాను 26 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. తద్వారా ప్రభుత్వానికి అప్పట్లోనే రూ.5వేల కోట్ల నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. క్విడ్ ప్రో కోకు పాల్పడ్డారని కేసులు నమోదయ్యాయి. ఇప్పుడీ కేసుల విచారణ జరుగుతోంది.

# 45 రోజులు వేడుకలు.. 66 కోట్ల పుణ్యస్నానాలు

**భారత ఆధ్యాత్మిక ప్రగతికి నిదర్శనమైన కుంభమేళాకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కోట్ల మంది భక్తులు పోటెత్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమున, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో 45 రోజుల పాటు సాగిన వేడుకలు.. ఆద్యంతం ఆధ్యాత్మికత, భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించిన 'మహా కుంభమేళా' పరిసమాప్తం అయ్యింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ విశిష్ఠ కుంభమేళా జనవరి 13న ఆరంభమైంది.**



ప్రపంచంలోనే అతిపెద్ద జన జాతరగా భావిస్తున్న ఈ మహా స్నానఘట్టం మహా శివరాత్రితో ముగిసిపోయింది. చివరి రోజున అమృత స్నానం ఆచరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 5.30 గంటల నుంచే స్నాన ఘట్టాలు భక్తులతో కిక్కిరిసిపోయారు. చివరి రోజున సుమారు 1.5 కోట్లకు పైగా భక్తులు అమృతస్నానం ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. దీంతో, మహా కుంభమేళా స్నానాలు ఆచరించిన మొత్తం భక్తుల సంఖ్య 66 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

భక్తుల సంఖ్యలో అనుకున్న స్థాయికి మించి పెరుగుదల నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చైనా, భారత్ మినహా ఇతర అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన వారు కూడా ఈ మహా క్రతువులో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'ఎయిర్‌షో' నిర్వహించింది. మహా కుంభమేళా క్షేత్ర గగనతలంలో ఈ ప్రత్యేక ఎయిర్‌షో ఆకట్టుకుంది. చివరి రోజున ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. అదనపు బలగాలను మోహరించారు.

**కుంభమేళా2025లో పేద వర్గాల నుంచి రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కట్టుదిట్టమైన భద్రత నడుమ మహా కుంభమేళా స్నానం ఆచరించారు. క్షణం తీరిక లేకుండా గడిపే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. కోట్లాది మంది భక్తుల మాదిరిగానే తాను కూడా దైవాశ్వీరాదం పొందానని మోదీ వ్యాఖ్యానించారు.**

మహా కుంభమేళా2025లో ఎంతో మంది సామాన్య వ్యక్తులు సెలబ్రిటీలుగా మారారు. వారిలో ప్రముఖులైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన 16 ఏళ్ల మోనాలీసా మొదటి స్థానంలో ఉంటారు. ఈమె పూసలు విక్రయించే ఆవిడ కాగా.. రాత్రికి రాత్రే సెలబ్రిటీగా మారిపోయింది. సోషల్ మీడియాలో ఆమె వీడియోలు ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయంటే ఆమెకు ఎంత క్రేజ్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. కుంభమేళా ప్రాంగణంలో జనాలంతా ఆమెతో ఫోటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. అదృష్టం కొద్దీ మోనాలీసాను సినిమా ఛాన్స్ వరించింది. ఆ తర్వాత.. 'ఐఐటీ బాబా' గుర్తింపు తెచ్చుకున్న అభయ్ సింగ్ అనే బాబా కూడా ఫేమస్ అయ్యాడు. ఆయన ఐఐటీ బాంబే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తర్వాత బాబాగా మారిపోయారు. అందుకే, ఆయనకు ఐఐటీ బాబా అని పిలిచారు.

మహా కుంభమేళాలో అమృత స్నానమైన 'మౌని అమావాస్య' సందర్భంగా జనవరి 29న ఘోర విషాదం చోటుచేసుకొంది. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయండా రాత్రి సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రద్దీ నియంత్రణలో వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి ఏకంగా 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. రాత్రి 1.30గంటల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపినప్పటికీ ప్రయాగ్‌రాజ్‌కు భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, మహా కుంభమేళాకు తరలి వెళ్లే భక్తుల రద్దీ కారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 18 మంది చనిపోయారు.మహా కుంభమేళాలో మొత్తం మూడు సార్లు అగ్నిప్రమాదాలు సంభవించాయి.

కుంభమేళా2025లో పేద వర్గాల నుంచి రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కట్టుదిట్టమైన భద్రత నడుమ మహా కుంభమేళా స్నానం ఆచరించారు. క్షణం తీరిక లేకుండా గడిపే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. కోట్లాది మంది భక్తుల మాదిరిగానే తాను కూడా దైవాశ్వీరాదం పొందానని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచ కుభేరుల్లో ఒకరైన రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ, తన కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభమేళాలో స్నానమాచరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలి రాష్ట్రాల సీఎంలు, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మహా కుంభమేళాలో పాల్గొన్నారు.

## మోడీతో కలిసి మాపై కుట్రా

ప్రధానిని కలిసిన తర్వాత కేసీఆర్, కేటీఆర్‌పై కేసులు పెడుతామని రేవంత్ రెడ్డి హెచ్చరించడం ఇందులో భాగమేనన్నారు. లేనిపోని విషయాలు తెచ్చి అంటగడుతున్నార ఆగ్రహం వ్యక్తం చేశారు.అహంకారానికి, కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్ ఎనుముల రేవంత్ రెడ్డి మారారని కవిత విరుచుకుపడ్డారు. కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడమే తప్పా సీఎంకు ఇంకో ఆలోచన లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబం అంటే కట్టుబాట్లతో కూడిన కుటుంబమని వివరించారు. తాము ఎప్పుడూ ప్రోటోకాల్ ఉల్లంఘించలేదని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రధానిని కలిసిన తర్వాత తన సోదరుడు తిరుపతి రెడ్డి తన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అని సీఎం చెప్పుకోవడమే వారి కుటుంబ పాలనకు నిదర్శనమన్నారు. పార్టీ పరంగా ఇన్‌ఛార్జి అయితే ఇబ్బంది లేదన్నారు కవిత. కానీ అధికారిక సమావేశాల్లో ఎందుకు పాల్గొంటున్నారని ప్రస్నించారు. కలెక్టర్ ఎదురెళ్లి తిరుపతి రెడ్డికి ఎందుకు స్వాగతం చెబుతున్నారని నిలదీశారు. రాజ్యాంగేతర శక్తులను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నట్లు కదా? అని క్వశ్చన్ చేశారు. అధికారికంగా, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో ఎన్నికైన తమ కుటుంబ సభ్యులు ప్రజాసేవ చేస్తున్నామని కవిత పేర్కొన్నారు. కానీ ముఖ్యమంత్రి సోదరులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడి నర్సయ్య వంటి ఉన్న వ్యక్తిని గేటు బయట నిలబెట్టి రేవంత్ రెడ్డి అహంకారాన్ని ప్రదర్శించారన్నారు. ఇన్ని చేస్తూ తెలంగాణ ప్రజలకు రక్షణ కవచంగా ఉన్న కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కవిత. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణకు రక్షణకవచంగా ఉన్న బీఆర్ఎస్‌పై కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. సంబంధం లేని కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నారు. న్యాయవాది సంజీవ రెడ్డి కోర్టులో వాదిస్తూ అందరి ముందే ఆరు నెలల క్రితమే గుండె పోటుతో మరణించారు. భూపాలపల్లిలో భూతగాదాల వల్లనే హత్య జరిగినట్లు జిల్లా ఎస్పీ చెప్పారు. దుబాయ్‌లో ఒక వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లోనే వచ్చింది. వీటికి బీఆర్ఎస్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు కవిత. రేవంత్ రెడ్డి అంతులేని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు కవిత. నెలకు రూ 6500 కోట్ల వడ్డీ కడుతున్నామని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగ్ నివేదిక ప్రకారం ఏ నెల కూడా 2600 కోట్లకు మించి వడ్డీ కట్టలేదని తెలిపారు. మరి 6500 కోట్లు కడుతున్నామని సీఎం ఎందుకు అబద్ధాలు చెబుతున్నారని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఇప్పుడైనా నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు పదేపదే చెబితే నిజమవుతాయేమోనన్న భ్రమలో సీఎం ఉన్నారని ఎద్దేవా చేశారు. అప్పుల్లోనే కాకుండా రాష్ట్రాదాయంపై కూడా రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారని కవిత ఫైర్ అయ్యారు. ప్రతీ నెల 18 వేల కోట్ల ఆదాయం వస్తున్నదని సీఎం చెబుతున్నారని... కానీ కాగ్ ప్రకారం 12 వేల కోట్లకు మించి ఈ ఏడాది ఆదాయం రాలేదన్నారు. ఇలా అబద్దపు లెక్కలు ఎందుకు చెప్తున్నట్లు? ఎవరిని మభ్యపెట్టడానికి చెబుతున్నారని నిలదీశారు. రాష్ట్రంలో ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం హైడ్రా అని నిందించారు కవిత. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తే వచ్చింది కేవలం 5800 కోట్లేనన్నారు. ఇలా ఆదాయం పడిపోవడానికి కానీ హైడ్రా విధ్వంసమే కారణమని ఆరోపించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని సర్వనాశనం చేసే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉందన్నారు. ప్రధానమంత్రిని కలిసిన ముఖ్యమంత్రి కొత్త విషయాలపై వినతులు ఇవ్వలేదన్నారు కవిత. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ పనులే జరగలేదని అబద్ధాలు చెబుతున్నారన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో అప్పటి ప్రతిపక్ష నేత జానా రెడ్డిని ముందుపెట్టి కాంట్రాక్టరుకు 100 కోట్లు అడ్వాన్స్ ఇచ్చారని గుర్తు చేశారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 30 ఏళ్లలో ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు 3340 కోట్లు అయితే 10 ఏళ్లలో కేసీఆర్ 3890 కోట్లు ఖర్చు పెట్టినట్టు వివరించారు. సొంత జిల్లాలో సొంత ఊరు పక్కన విపత్తు జరిగితే పట్టించుకోకుండా సీఎం ఢిల్లీ వెళ్లారని , ఎన్నికల ప్రచారానికి వెళ్లారని మండిపడ్డారు. ఉత్తరాఖండ్‌లో టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కడే ఉండి వారిని బయటకు తీశారని కవిత గుర్తు చేశారు. కానీ ఇక్కడ ముఖ్యమంత్రికి దేని మీదా సోయి లేదన్నారు. ఐరన్ లెగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 4 ప్రాజెక్టులు కొట్టుకుపోయాయని సెటైర్లు వేశారు. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటికీ అతీగతీ లేదన్నారు. ఖమ్మం జిల్లాలో పెద్దవాగు మీద మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోతే స్పందించలేదని ఫైర్ అయ్యారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



జయభేరి, సికింద్రాబాద్:

మహిళలు విద్యను అభ్యసిస్తే కుటుంబమంతా విద్యావేత్తలుగా మారుతారని, భూగోళంలో మహిళలు సగ భాగమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు.ఈస్ట్ మారేడ్పల్లిలోని కస్తూరిబా డిగ్రీ కళాశాల 50వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ సి సి క్యాడేట్ల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. కస్తూరిబా డిగ్రీ పీజీ కళాశాల ప్రారంభమై 50 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల కస్తూరిబా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారితోపాటు ఈ వార్షికోత్సవంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు,బహుమతులు అందజేశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ మాట్లాడుతూ.. కస్తూరిబా డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థినిలు ప్రతి ఏటా విద్యతోపాటు ఇతర కార్యక్రమాలలో గొప్ప మైలురాళ్లు అధిగమిస్తున్నారని కితాబిచ్చారు.మహిళా సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని మహిళలు అన్ని రంగాలలో గొప్పగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ విద్యార్థినిలు మహిళలు గొప్ప ఆవిష్కరణలు చేశారని ఆయన అన్నారు. స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని సూచించారు. మహాత్మా గాంధీ భార్య పేరిట నెలకొల్పిన ఈ కళాశాలలో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వికసిత భారత్ లక్ష్యంగా దేశం దూసుకెళ్తుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వం దారుణంగా విఫలమైంది

- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**జయభేరి, ఉప్పల్ :**

ఎస్ ఎల్ బి సి వద్ద మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ సహచర ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఎస్ ఎల్ బి సి ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. దాదాపు ఐదు రోజులు పూర్తవుతున్నప్పటికీ సహాయక చర్యలు కనీసం ప్రారంభం కాలేదు. వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయన్ని సాధించడంలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయింది. కేంద్ర ప్రభుత్వ బృందాలు, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు, ఏజెన్సీ మధ్య సమన్వయం లోపించింది. వీరికి డైరెక్షన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది. మంత్రులు అక్కడికి వెళ్లి హెలికాప్టర్లలో టీవీ ఇంటర్వ్యూలు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు తప్ప, సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. పైనుంచి హెలికాప్టర్ లో చూస్తే సొరంగం లోపల ఏమన్నా కనిపిస్తాదా, ప్రత్యేకంగా చూడడానికి వీఎక్స్ రే కెమెరాలు ఉన్నాయా? హెలికాప్టర్లలో చెక్కర్లు కొట్టుడు టీవీ ఇంటర్వ్యూలు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వారి ప్రాణాలు కాపాడటానికి ప్రతి నిమిషం కూడా చాలా ముఖ్యమైనటువంటిది. క్షణం కూడా చాలా విలువైనటువంటిది. ఎంత తొందరగా సహాయక చర్యలు ప్రారంభించడం ద్వారా వాళ్ల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి. లోపల ఆహారం లేక తాగునీరు లేక చావు బ్రతుకుల మధ్య కొట్టాడుతున్నారు. వారి ప్రాణాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ కరువైంది ఏమో అనిపిస్తుంది. సహాయక చర్యలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం దారుణం. ప్రమాదం జరగటం దురదృష్టకరం, ఇలాంటి పరిస్థితుల మధ్య ఘటన జరిగింది ఆ విషయాలన్నీ బయటికి రావాలి. జరిగిన సంఘటన తర్వాత ప్రభుత్వ స్పందన బాధాకరంగా ఉంది. రేవంత్ రెడ్డి హెలికాప్టర్ వేసుకొని ఎన్నికల ప్రచారానికి వెళ్లిండు. ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా? ఎన్నికల ప్రచారం ముఖ్యమా రేవంత్ రెడ్డికి? కనీసం అక్కడికి వెళ్లి, ఒక డైరెక్షన్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి, నీటి పారుదల మంత్రి పూర్తిగా ఫెయిలయ్యారు. సహాయ చర్యలకు విఘాతం కల్పించవద్దు, ప్రభుత్వానికి సహకరించాలి, సమయమనం పాటించాలని గత నాలుగైదు రోజులుగా బిఆర్ఎస్ పార్టీ ఉంది. బాధ కలిగించే అంశం ఏమిటంటే ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఒక్కొక్కరు ఒక్కో మాట చెబుతున్నారు. అనేక టీమ్ లు వచ్చాయని అంటున్నారు, కానీ డైరెక్షన్ ఈ ప్రభుత్వం ఇవ్వాలి. కానీ అందులో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. మేము సమయమనం పాటిస్తుంటే కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తం టన్నెల్ దగ్గర కూర్చొని బిఆర్ఎస్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బిఆర్ఎస్ మీద బురదచల్లుతున్నాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీళ్లు, వాటరు అంటూ ఏవో ఏవో మాట్లాడుతున్నాడు. ఆయన గురించి మాట్లాడుడు దండగ. ముఖ్యమంత్రి మాటలకు ఉత్తమ్ మాటలకు పొంతన లేదు. బిఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్కు లేదు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, ఇతరుల మీద నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారు.





## అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలి

**జయభేరి, హైదరాబాద్ :**

దరువు అంజన్న ను పరామర్శించి సంతాపం తెలియజేసిన టియుడబ్ల్యూ జె (ఐజెయు) అధ్యక్షుడు విరాహత్ అలి, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, ఓయుజెఏసీ ఛైర్మన్ దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలితమ్మ పరమ పదించడంతో, టియుడబ్లూజె (ఐజెయు) అధ్యక్షుడు విరాహత్ అలి దరువు అంజన్న ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంజన్నతో ఆయన కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని, 1990 దశకంలో సమాజం కోసం, తెలంగాణ ఉద్యమం కోసం తాము కలిసి చేసిన కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు, లలితమ్మ మృతి పట్ల అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని సూచించిన వీరాహత్ అలి. ఈ కార్యక్రమంలో టియుడబ్లూజె (ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, దయాకర్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, అంజన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాలనీ వాసుల సమస్యలపై అధికారులతో సమీక్షా

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీలో గత కొంతకాలంగా త్రాగునీటి సరఫరా సరిగ్గా రావడంలేదని కాలనీ వాసులు ఫిర్యాదు చేయడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, నేడు కాలనీ వాసులతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కార్యాలయంలో కాలనీవాసుల సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్రాగునీటి సరఫరా సరిగ్గా రాకపోవడంతో తరచూ కాలనీవాసులో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్నది వేసవికాలం గనుక డివిజన్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు జనరల్ మేనేజర్ కి సూచించడం జరిగింది. ఈ సమావేశంలో రాఘవేంద్ర కాలనీ అధ్యక్షులు కోట రవీందర్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చిన్న, హరినాథ్ బాబు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనాయా ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**జయభేరి, కాప్రా :**

ఇనాయ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మౌలాలి లోని కలర్ ఫంక్షన్ హాల్ లో పేద ముస్లిం వికలాంగులకు మరియు వితంతులకు రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దిన్, సయ్యద్ అబిబ్, సయ్యద్ అఫ్సర్, మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## చర్చకు తెరలేపిన రోడ్డుపై రోడ్డు మధ్యలో కాలువ

**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం మేజర్ పంచాయతీ అయ్యిన పరవాడలో ఇటీవల రామాలయం నుంచి పరవాడ సంతబయల వరకు కొత్తగా డ్రైనేజీ కాలువతో పాటు నిర్మించిన సిమెంట్ రహదారి గ్రామంలో పలు చర్చలకు తెరలేపింది.పాత రోడ్కి మధ్యలో నుంచి డ్రైనేజీ ప్రతిపాదించడం ఒక ఎత్తు అయ్యితే అక్రమాలకు దారి చూపుతూ 30 అడుగుల రహదారిని కుదించడం అనే నిర్ణయం పలు అనుమానాలకు తెరలేపింది. ఏదో ఒక ఆలోచనతో కాలువ ఎత్తు పెంచి ప్రస్తుత సీసీ రోడ్డు లోతైందన్న ప్రధాన కారణంతో పాత రోడ్డుపై మరో సిసి రోడ్డును పంచాయతీ పెద్దలు,అధికారులు నిర్మించేశారు అయ్యితే ప్రస్తుత ఉన్న రోడ్డు ఎత్తుకు కాలువను నిర్మించి దానిపై కవర్లు వేయాలన్న తెలిసిన అలాంటి ఆలోచన చెయ్యాకుండా పంచాయతీ నిధులు నుంచి సుమారు 10 లక్షల రూపాయలు వరకు గ్రాంట్ ఖర్చు చూపిస్తూ కాలువుల మధ్య అప్రోచ్ రోడ్డు అంటూ ఎత్తు పెంచామంటూ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చెప్తుతుండడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తాము గ్రామాన్ని అభివృద్ధి చేసాం గ్రామానికి తాము సేవా చేస్తున్నాం అని చెప్పుకోవడానికి ఇలాంటి నిర్ణయాలుతో పంచాయతీ పాలకమండలి సభ్యులు ముందుకు వెళుతున్నారని ఇది అంతా పెద్దగా హర్షం వ్యక్తం చేసే విషయం అయ్యితే కాదని గ్రామ ప్రజలు చర్చలకు తెరలేపారు.



## చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకోవాలి

- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 94వ వర్ధంతి




**జయభేరి, హైదరాబాద్ :**

చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకోవాలని, చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతిని అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో అజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ.. దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ ముష్కరుల బానిస సంకెళ్ల నుండి మాతృదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అతి చిన్న వయసులోనే దేశభక్తిని పెంపొందించుకొని విప్లవ వీర యోధుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదం అందించిన గొప్ప విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అని వారన్నారు. నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో విప్లవ యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి దేశానికి స్వతంత్రం సాధిస్తే నేటి పాలకులు దేశాన్ని అంగడి సరుకుగా చేసి దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి దేశ సంపదను ప్రైవేట్ పరం చేస్తూ నిరుద్యోగుల సంఖ్యను పెంచుకుంటూ పోతున్నారన్నారు. దేశ భవిష్యత్తును మార్చే యువతను పబ్బులు,క్లబ్బులు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు చేసి మద్యం మాదకద్రవ్యాలకు బానిసలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకే దేశంలో జరుగుతున్న విధ్వంసకర పాలనకు వ్యతిరేకంగా చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని దేశభక్తిని నేటి యువత పునికి పుచ్చుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు కళ్యాణ్, నేతలు అనిల్ కుమార్, వంశీ, బాలు, విజయ్, అరుణ్, లక్ష్మణ్, శరత్, ఏఐటీయూసీ నేత చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ పొంగిపొర్లుతున్న మురుగునీరు

- దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు



**జయభేరి, మేడ్చల్ :**

అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ వల్ల మురుగునీరు రోడ్లపై ఏరులై పడుతున్న అటువైపు చూసిన నాధుడే లేదని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ప్రజలు వాపోతున్నారు. అయోధ్య కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లు మురికి నీటి కాలువలుగా మారుతున్నాయి. డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి మురుగునీరు బయటకు రావడంతో గుంతలుగా ఉన్న రోడ్లపై నిల్వ ఉండటం వల్ల దోమల వ్యాప్తి పెరిగి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్యను పరిష్కరించాలి..కుండ బానుచందర్

మురుగునీరు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అయోధ్య కాలనీ వాసులు సమస్యను మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని ఎస్సి సెల్ మున్సిపల్ అధ్యక్షుడు కుండ బానుచందర్ డిమాండ్ చేశారు. పన్నుల విషయంలో ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్న అధికారులు ప్రజల మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అయోధ్య కాలనిలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదదని ఇందుకు పొంగి పొర్లుతున్న మురుగునీరు నిదర్శనం అన్నారు. గత వారం రోజులుగా మ్యాన్ హోల్స్ నుండి మురుగునీరు రోడ్లపై ఏరులై పరుతున్న పారిశుద్ధ్య సిబ్బంది ఇటు వైపు చూడటంలేదని బానుచందర్ విమర్శించారు. రోడ్లపై నిల్వ ఉన్న మురుగునీరు వల్ల దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.



## తిరుమలలో వేసవి ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష

**జయభేరి, తిరుమల :**

తిరుమల శ్రీవారి దర్శనార్థం వేసవిలో విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో గురువారం వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వేసవిలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. యాత్రికుల అవసరాలను తీర్చడానికి తగినంత లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచాలని ఆలయ అధికారులకు సూచించారు. యాత్రికుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత నిల్వ ఉంచాలని వైద్య అధికారులను ఆదేశించారు. రాబోవు వేసవిలో తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని హోం గ్రౌండ్ బాక్స్ క్రికెట్ లో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి. యువతకు క్రీడల్లో రాణించడానికి ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు విజేతలకు ట్రోఫీస్, మెడల్స్ బహుమతులు స్పాన్సర్ చేసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి, క్రీడలు మానసిక, శారీరిక వికాసానికి కీలకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

**జయభేరి, పెద్ద అంబర్పేట**

## కొనసాగుతున్న సహాయక చర్యలు

**జయభేరి, మహబూబ్ నగర్:**

ఎల్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న కార్మికులను బయటికి తీసుకొచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ టీమ్ తో పాటు రైల్వే శాఖకు సంబంధించిన నిపుణులు సొరంగం లోపలికి వెళ్లారు. సొరంగం లోపల టీబీఎం మిషన్ ను కట్ చేసి బైటికి పంపించెందుకు రైల్వే శాఖ సేవలను ఉపయోగించు కుంటున్నారు. టీబీఎం మిషన్ ను తొలగించిన తర్వాత చిక్కికున్న వారిని గుర్తించేందుకు విలవుతుందని అధికారులు నిర్ణయానికి వచ్చారు. అందుకు రైల్వే శాఖ తో డెమో కూడా నిర్వహించారు. తరువాత అనంతరం టీమ్ లు సొరంగం లోకి వెళ్లిపోయాయి.





## సర్వే నెంబర్11 లో అక్రమ గ్రావెల్ తవ్వకాలుపై విచారణ చేపట్టాలి

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామ సర్వేనెంబర్ 11 లో నిత్యం అక్రమంగా గ్రావెల్ తవ్వకాలుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రి వెలల్లో గ్రావెల్ తవ్వకాలు అర్ధరాత్రి 12 గంటలకు మొదలు పెట్టి తెల్లవారు 3 గంటలు వరకు సాగుతున్నాయి. ఈ గ్రావెలు చుట్టూ పక్కల కంపెనీలకు మరియు మిగతా స్వంత ప్రయోజనాలకు గ్రావెలును తరలించి సొమ్ము చేసుకుంటూన్నారు. ఇలా జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలు వలన ప్రభుత్వంకు రావలిసిన సొమ్మునష్టం వాటిల్లుతున్న రెవిన్యూ అధికారులు కానీ మైనింగ్ అదుకారులు కానీ పట్టుచుకోకపోవడం పలు అనుమానాలకు దారితిస్తున్నాయి.ఈ అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరపడంలో స్థానిక కూటమి నాయుకుల కనుసన్నల్లో జరుగుతున్నాయని, అధికారులను కట్టిడి చెయ్యడంలో ఈ కూటమి నాయుకులు ముఖ్య పాత్ర వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికయ్యిన ప్రభుత్వ అధికారులు జరుగుతున్న అక్రమ తవ్వకాలుపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రాత్రి పూట హైడ్రా పెట్రోలింగ్




**జయభేరి, మేడ్చల్ :**

చెరువుల సంరక్షణకు హైడ్రా నైట్ పెట్రోలింగ్ కార్యక్రమాన్ని చేపట్టింది. బుధవారం రాత్రి తుర్కయంజాల్, పెద్ద అంబర్ పేట్ పరిధిలోని చెరువుల వద్ద హైడ్రా నైట్ పెట్రోలింగ్ చేసి చెరువులు పూడ్చకుండ చూస్తుంది. అర్ధ రాత్రి చెరువులలో మట్టి వేసి చెరువులు పుడుస్తున్నారు అని అర్ధరాత్రి తనిఖీలు చేశారు హైడ్రా సిబ్బంది. గత రెండు రోజుల క్రితం తుర్కయంజల్ లోని మాసన్ చెరువులో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో మట్టి పోయటం తో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రా,ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు మట్టిని పూడిక తీసి వేయటం జరిగింది.

## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ నాయకులు



**జయభేరి, ములుగు, ఫిబ్రవరి 27 :**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ ఓటు హక్కును గజ్వేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఎన్ఎంఆర్ యువసేన నాయకుడు కాశబోయిన శేఖర్ ముదిరాజ్ వినియోగించుకున్నరు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వారితో పాటు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ముదిరాజ్ , కాశబోయిన స్వామి ముదిరాజ్ మరియు వంటిమామిడి గ్రామ విలేజ్ కోఆర్డినేటర్ డాకూరి అర్జున్ కుడా ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పుస్తకాలు విజ్ఞాన బాండా ఘూరాలు

- నవచేతన విజ్ఞాన సమితి పుస్తక శాలను ప్రారభించిన పల్లా నరసింహారెడ్డి



**జయభేరి, దేవరకొండ :**

నిజ జీవితంలో మానవాళికి పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని పుస్తకాలు చదవడంతో మనిషి విజ్ఞానం తోపాటు, విధేయత, సమాజం పట్ల గౌరవం, సమాచారం వస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్ల నరసింహారెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలో నవచేతన బుక్ హౌస్ సంచార విక్రయశాల బస్ ను ఆయన ప్రారంభించారు. నవ చేతన బుక్ హౌస్ లో ప్రతి సమాచారానికి సభందించిన పుస్తకాలు, సాహిత్యం, కళలు, రాజకీయం, నవలలు, చరిత్రకు సంభందించిన పుస్తకాలు, జాతీయ నాయకుల ప్రస్థానం, తెలంగాణ ఉద్యమం, కమ్యూనిస్ట్ పార్టీ నేపథ్యం,వివిధ పార్టీలకు సంభందించిన సమాచారం, ఇలాంటి ఎన్నో పుస్తకాల సమ్మేళనం నవచేతన బుక్ హౌస్ అని, దేవరకొండ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సీపీఐ దేవరకొండ, చందం పేట మండల కార్యదర్శులు దేప సుదర్శన్ రెడ్డి,కురాకుల వెంకటయ్య, రైతు సంఘం దేవరకొండ మండల కార్యదర్శి పల్లా రంగా రెడ్డి, చంద్రమౌళి, రైతు సంఘం నాయకులు మాధవరెడ్డి, కిష్టయ్య, ప్రజాపక్షం పాత్రికేయులు దర్శనం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# వెంకాబ్ వారి చికెన్ మేళ

- 70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడికినందున ఎలాంటి సమస్య ఉండదు
- ప్రజలు ఎవ్వరు అపోహలు నమ్మవద్దు
- ఉమ్మడి మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి
- బిఆర్ఎస్ రాష్ట యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్

**జయభేరి, ములుగు, ఫిబ్రవరి 27 :**




తెలంగాణలో బర్డ్ ఫ్లూ కోళ్లకు సోకలేదని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు చికెన్ ని కోడిగుడ్లను వినియోగించవచ్చని ఉమ్మడి మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా అన్నారు. గురువారం ములుగు లో మహమ్మద్ పౌల్ట్రీస్ ఆధ్వర్యంలో వెంకాబ్ చికెన్ వారి చికెన్ మేళా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యి ప్రజలకు వండిన చికెన్, ఉడికిన కోడిగుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బర్డ్ ఫ్లూ వ్యాపించలేదన్నారు. 70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడకడం వల్ల చికెన్ గాని గుడ్లు గాని తింటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ప్రజలకు చౌకగా దొరికే చక్కని పోషక విలువలున్న మాంసాహారం చికెన్ మాత్రమే అన్నారు. కాబట్టి ప్రజలంతా ఎలాంటి అపోహలు లేకుండా చికెన్, కోడిగుడ్ల వినియోగించాలని సూచించారు. వెంకాబ్ చికెన్ గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ కర్ణాకర్ రెడ్డి సీనియర్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ గౌడ్, విలసాగర్ బాలరాజ్, తిగుల కనకయ్య, గంగలబోయిన నాగేష్, దాస చందు తిని ప్రజలకు సోషల్ మీడియాలో వచ్చే అపోహలు నమ్మవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ పౌల్ట్రీ ఓనర్ సులేమాన్, సలీం , ఖలీల్ జహంగీర్ నాయకులు జాలిగామ దశరథ, తోడేటి నరేందర్, తిగుళ్ల శ్రీనివాస్, రామగల బాలు, తోడేటి బిక్షపతి, పొట్టి ఆంజనేయులు ప్రజలు పాల్గొన్నారు.

## మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయం

- పోటీలో లేని బిఆర్ఎస్
- హామీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్
- ఉద్యోగులకు అండగా కేంద్ర ప్రభుత్వం
- బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 27:**



రాష్ట్రంలో 3 ఎమ్మెల్సీ ఎన్నికలు 1 గ్రాడ్యుయేట్ ,2 టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో బిజెపి విజయం ఖాయం. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల సరళిలో భాగంగా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి శ్రీవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్య శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగులు భారతీయ జనతా పార్టీ పట్ల చాలా సానుకూలతగా ఉన్నారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఉపాధ్యాయులు ఉద్యోగులు నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చాలా వైఫల్యం చెందారు. బిజెపి గతంలో కూడా ఉపాధ్యాయ ఉద్యోగ నిరుద్యోగుల కోసం చాలా పోరాటం చేసింది వారికి ప్రతి విషయంలోనూ అండగా ఉంది, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 12 లక్షలకు పైగా ఉన్న వారిని ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం ప్రతి ఉపాధ్యాయ ఉద్యోగలకు చాలా కలిసివచ్చే అంశం అని మేకిన్ ఇండియాలో అనేక మంది నిరుద్యోగులకు అండగా ఉన్నదని అందుకని ఈరోజు ఓటర్స్ బిజెపి పట్ల చాలా సానుకూలంగా ఉన్నారు. కాబట్టి బిజెపి అభ్యర్థులు గెలుస్తారని శ్రీ వర్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## పరవాడలో పంచాయతీ నిబంధనలకు గండికొడుతూ పలు నిర్మాణాలు

**జయభేరి, పరవాడ:**



పరవాడ గ్రామంలో మరిడమాంబ కళ్యాణ మండపం వెనుక ఉన్న వ్యవసాయ భూముల్లో ఇటీవల పరవాడ పంచాయతీ సాధారణ నిధుల నుంచి నిర్మించిన కాలువలు పై ప్రజలు నుంచి నాయుకులు, అధికారులు విమర్శలు ఎదురుకొంటున్నారు. ఇష్టారాజ్యంగా అవసరం లేని చోట పంచాయతీశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణాలు చేపట్టారని కనీసం ఒక నివాస ఇల్లు కూడా లేని వ్యవసాయ భూములకు ఈ కాలువలు నిర్మాణం చేపట్టడం, దానికి అనుకోని రహదారి నిర్మించేందుకు సిద్ధమైపోవడంలో ఎవ్వరికి లబ్ధికోరచ్చే పనిలో నాయుకులు,అధికారులు నిమగ్నం అయ్యారో అని పలు అనుమానాలకు దారితిస్తున్నాయి.తానాంలో గ్రామంలో ఇరిగేషన్ కాలువలపై కల్వర్టులు నిర్మించిన గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ ఇదో పెద్ద లెక్క అంటూ ఇష్టారాజ్యంగా కాలువలు రహదారులు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగానికి రహదారులు నిర్మించే అవకాశం లేకపోయినా అప్రోచ్ రోడ్డు అన్న పేరుతో రహదారులు సైతం గ్రామీణ నీటి సరఫరా విభాగం కాంట్రాక్టర్లే నిర్మిస్తుడడంతో ఈ అనుమానాలకు తెరలేపింది. ఈ విధంగా నిబంధనలకు గండికొడుతూ పంచాయతీ నిధులు దుర్వినియోగం అన్న అంశంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం డైరెక్టర్కు ఫిర్యాదు చేసి జరుగుతున్న నిర్మాణ పనులుపై విచారణ చేపట్టాలని గ్రామ యువత సిద్ధం అవ్వుతున్నారు.

## సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

- ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వినతి పత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**



ములుగు మండలం వాగునుతి గ్రామంలో గత నెల ఫోన్ లో మాదిగ మహిళలను కించపరిచిన గ్రామ సెక్రటరీ మంజుల రెడ్డి పైన చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు తన నివాసంలో వినతిపత్రం దళిత రత్న అవార్డు గ్రహీత పొన్నాల కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు ఆదాసు మహేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాదిగ అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటన జరిగి నెల రోజులు అవుతున్న ఇప్పటి వరకు మంజులరెడ్డి పైన తీసుకోకపోవడం అధికారులు ఆమెకు వున్నా రాజకీయ పలుకుబడి తల్గోగ్గరిని అన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని అధికారులు నీరుగాచడానికి ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఒక గ్రామ సెక్రటరీ దళిత మహిళలను కించపరచి మాట్లాడితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటి వరకు ఆమెను విధుల నుంచి తొలగించకపోవడం అధికారులు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే అవుతుందని అన్నారు. మంజుల రెడ్డి కి ఉన్న రాజకీయ పలుకుబడికి పోలీసులు అధికారులు తాలోగ్గరని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మంజులరెడ్డిని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిచ్చి మంజూరు రెడ్డి సస్పెండ్ అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.




## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ చిక్కుడురాజు పుట్టినరోజు వేడుకలు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్ధార్ ఖాన్, నక్కరాములు గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బండ్లస్వామి



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**

మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ తెలంగాణ శాసనమండలి ఎన్నిక కొరకు గురువారం ఆయా ఉమ్మడి జిల్లాలలో అధికారులు ఎన్నికను నిర్వహిస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్ గర్ల్స్ హైస్కూల్ పోలింగ్ బూత్ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## హోటల్ లో బాంబు బెదిరింపు కాల్

- పరుగులు పెట్టిన పోలీసులు

**జయభేరి, సికింద్రాబాద్ :**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అశోక్ హోటల్ లో బాంబు పెట్టినట్లు ఆగంతకుడు చేసిన బెదిరింపు ఫోన్ కాల్ అందరినీ పరుగులు పెట్టించింది. కంట్రోల్ రూమ్ నుండి సమాచారం రావడంతో గోపాలపురం పోలీసులు బాంబు, డాగ్ స్క్వాడ్ సహాయంతో హోటల్లో తనఖిలు నిర్వహించారు. హోటల్లో ఉన్న కస్టమర్లను వెంటనే బయటకు పంపి తనిఖీలు చేయగా బాంబు లేదని తేల్చారు. తనిఖీల అనంతరం నకిలీ ఫోన్ కాల్ గా గుర్తించారు.. మానసిక స్థితి సరిగా లేని ఓ వ్యక్తి ఫోన్ కాల్ చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. గతంలో కరీంనగర్లో కూడా ఇదే మాదిరిగా బాంబు పెట్టినట్లు ఫోన్ కాల్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మూడు హత్యలకు కేటీఆర్ కు లింకేంటీ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:**



తెలంగాణలో మూడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయని రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో చెప్పారు. ఒకరు మేడిగడ్డపై కేసులు వేసిన రాజలింగమూర్తి, రెండు సినీ నిర్మాత కేదార్, మూడు వీరిద్దరి కేసులను వాదిస్తున్న సంజీవరెడ్డి అనే లాయర్ అని చెప్పారు. సినీ నిర్మాత కేదార్ కేటీఆర్ బిజినెస్ పార్టనర్ అన్నారు. ఈ మరణాలపై కేటీఆర్ ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. కేదార్ అనే సినీ నిర్మాత విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండతో గంగం గణేశా అనే సినిమా తీశారు. విజయ్ దేవరకొండతో ఓ సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. అయితే ఓ సినీ ఫైనాన్షియర్ ఇంట్లో పెళ్లి వేడుకల కోసం దుబాయ్ వెళ్లిన ఆయన అక్కడ చనిపోయారు. ఏం జరిగిందన్నదానిపై స్పష్టత లేదు.అయితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దుబాయ్ తో కేదార్ తో పాటు బీఆర్ఎస్ కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నారని అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నిస్తున్నారు. డ్రగ్స్ కేసులు త్వరలో విచారణకు వస్తున్న సమయంలో ఇలాంటి మరణాలు అనుమానాస్పదమేనని స్పష్టం చేశారు. తన వ్యాపార భాగస్వామి మరణంపై కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. వీటిపై విచారణకు కేటీఆర్ ఎందుకు డిమాండ్ చేయరని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే తాము విచారణ చేయిస్తామన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆలస్యం చేస్తోంది కేంద్రమేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాల్లో ఉన్నవారిని తీసుకు రావాల్సింది ఎవరని రేవంత్ ప్రశ్నించారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును తీసుకు వస్తే నలభై ఎనిమిది గంటల్లో కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావులను అరెస్టు చేస్తామన్నారు. కాళేశ్వరంపై నిపుణుల కమిటీ విచారణ జరుపుతోందని వారి విచారణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపఎన్నికలు వస్తాయని కేసీఆర్, కేటీఆర్ అంటున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. అయితే ఎలా వస్తాయని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల పాటు ఎంతో మంది ఎమ్మెల్యేలను ఫిరాయించినా రాని ఉపఎన్నికలు ఇప్పుడు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ లేనే లేదని స్పష్టం చేశారు.ఈ ముగ్గురు మృతిచెందడంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. ప్రభుత్వం తప్పకుండా విచారిస్తోందని అన్నారు.గతంలో కేటీఆర్ కు వ్యాపార భాగస్వామిగా ఉన్న కేదార్ కు డ్రగ్స్ టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చింది. అయితే కేదారి అధిక మోతాదులో డ్రగ్స్ సేవించడంతోనే మృతి చెందినట్లు వార్తలు కూడా వస్తున్నాయి. అయితే కేదార్ మృతిచెందినప్పుడు పక్కనే ఓ తెలంగాణ మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు సమాచారం. ఆ ఎమ్మెల్యే ఎవరో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. దుబాయిలో కేదార్ మరణ వెనుక ఓ పెద్ద మిస్టరీనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. రీసెంట్ గా హైదరాబాద్ లో ఓ రాజకీయ ప్రముఖుడు ఇచ్చిన డ్రగ్స్ పార్టీ రాడిసన్ హోటల్ లో జరిగిందని...అందులో కేదార్ కూడా ఉన్నారని సీఎం చెప్పారుప్రధాన కేసుల్లో ఉన్నవారు ఇలా వరుసగా మృతిచెందడం వెనుక ఉన్న అసలు మిస్టరీ ఏమిటి..? దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు. వీటిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ జరిపిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలతో పాటు, టాలీవుడ్‌లోనూ పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారని గతంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు కేదార్ మృతిచెందడం, అది కూడా దుబాయిలో.. ఈ మరణాల వెనుక అసలు కారణాలేంటో పెద్ద చర్చే జరుగుతోంది. ఎన్నికల్లో పోటీ చేయని పార్టీ రాజకీయాల కోసం మాట్లాడుతోందని..కాంగ్రెస్, బీజేపీ మధ్యనే తెలంగాణలో పోటీ జరుగుతోందన్నారు. బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేస్తోందన్నారు. ప్రధాన మంత్రితో జరిగిన భేటీలో రాష్ట్రానికి రావాల్సిన, కావాల్సిన అంశాలపై నివేదికలు ఇచ్చామన్నారు. ఎస్ఎల్బీసీ పనులు కమిషన్లు రావన్న కారణంగా పదేళ్ల పాటు నిలిపివేశారని రేవంత్ మండిపడ్డారు. ఈ కారణంగానే అ ప్రమాదం జరిగిందన్నారు. కార్మికులను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ప్రధాని మోదీకి వివరించానని రేవంత్ రెడ్డి తెలిపారు.



## వివాహ ఆహ్వాన పత్రిక అందజేతా

- పెండ్లికి రావాలంటూ ఆహ్వానం పత్రిక అందజేత

**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 27 :**

మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ను గజ్వేల్ నియోజకవర్గ నాయకులు సురేష్ తో పాటు వర్గల్ మండల ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మధు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్గల్ మండల ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వివాహానికి రావాలంటూ ఆహ్వానించారు.

## శాలువాతో సత్కరించి.. సాదరంగా స్వాగతం

- మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి స్వాగతం పలికిన BRS నాయకులు



**జయభేరి, దేవరకొండ :**

SLBCటన్నెల్ దోమలపెంట సమీపంలో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించడానికి డిండి మండలం కేంద్రంగా వెళ్తున్న మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, నల్గొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లను శాలువాతో సత్కరించి.. సాదరంగా డిండి మండల కేంద్రంలో స్వాగతం పలికిన BRS రాష్ట్ర నాయకుల కేతావత్ భీల్యా నాయక్ అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి SLBC



# మల్లన్న స్వామిని దర్శించుకున్న మాజీ ఎఫ్డీసీ

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లికార్జున స్వామి దేవాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు, గురువారం అగ్ని గుండాలు, మల్లన్నస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు యాదవ సంఘం చేసిన కృషిని అభినందించారు.అలాగే శివరాత్రి వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి భగవంతుని అనుగ్రహం ఉంటుందని అన్నారు, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండుగౌడ్,మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, నరసన్నపేట మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, నాయకులు, మధుసుధన్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు, నర్సింలు, పర్వతాలు, మల్లేశం, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన మహోత్సవం

- విద్యార్థుల జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**జయభేరి, దేవరకొండ :**



పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంట మల్లయ్య రాజ్యలక్ష్మి ల పదవి విరమణ సన్మాన మహోత్సవం విద్యార్థు లు సహచార ఉపాధ్యాయ బృందం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. సుమారు 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పని చేస్తూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ లెక్చరర్ అవార్డు పొందిన గంట మల్లయ్య అంకిత భావంతో పనిచేస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదల, అదేవిధంగా జీవితంలో ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవడంలో గొప్పగా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, విలువలు, పనితీరుతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకోవడంలో ప్రేరేపిస్తాయని గుర్తు చేశారు.ఒక మంచి ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటాడని, జీవితాంతం విద్యకు విలువ ఇవ్వడానికి విద్యార్థులకు ఒక ఉదాహరణగా నిలుస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డాక్టర్ ఆర్ రవి శ్రీదేవి, ధనరాజ్ ,శ్రీనివాస్ రేపాల, రాజశేఖర్, జిల్లా లెక్చరర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హేమ్లా నాయక్, లెక్చరర్లు సాయిలు, శ్రీదేవి,పార్థసారథి,శ్రీను, నరసింహ, జయప్రకాష్, రాజు, నాజర్ హుస్సేన్, నవత, అమీనా, పర్వీన్, వెంకటయ్య సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**జయభేరి, ములుగు, ఫిబ్రవరి 27 :**



ములుగు మండలం లోని తునికి బొల్లారం గ్రామంలో వెంకన్నగారి ఏకంబార్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్కోర్స్ పోలీసులు, ములుగు పోలీసులు వెళ్లి రైడ్ చేసి 05 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 25,880/ వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. తునికి బొల్లారం గ్రామానికి చెందిన వెంకన్నగారి ఏకంబార్ రెడ్డి, వెంకన్నగారి పరుశురాంరెడ్డి, నీల నర్సింలు, తిమ్మాపూర్ గ్రామనికి చెందిన గాదివెనుక నారాయణ, గౌలికరి జ్ఞానేశ్వర్ గా గుర్తించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, ములుగు పోలీసులు మాట్లాడుతూ.. గ్రామాలలో, పట్టణాలలో ఫామ్హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమలు లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్కోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.





## కెసిఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేత

**జయభేరి, మార్కుక్, ఫిబ్రవరి 27:**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ లోని పురాతన దేవాలయం శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక గురువారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి అందజేసిన అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి రాములు గౌడ్, శ్రీ ఉమామహేశ్వర దేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్, ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ మమ్మల్ని ఆప్యాయంగా పలకరించారని, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని శుక్రవారం నిర్వహించే ఉమామహేశ్వర కళ్యాణం లో పాల్గొనవలసిందిగా కెసిఆర్ కు తెలియజేయడం జరిగిందని అన్నారు, బిఆర్ఎస్ నాయకులు రాజారావు, ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న బారు అరవింద్




**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**

గత కొన్ని నెలలుగా గజ్వేల్ లో భిక్షటన చేస్తూ (హోటల్ దర్శిని) దగ్గర ఉండే ఒక మహిళ గుర్తు తెలియని వాహనం గుద్దడంతో అక్కడే పడిపోయింది. అది చూసిన బీజేపీ మండల నాయకులు బారు అరవింద్ సహృదయంతో 108 కు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని తగిన ప్రధమ చికిత్స చేశారు.. ఆమెకు ప్రాణ అపాయం లేనందున పలువురు మానవత్వం చాటుకున్న భారు అరవింద్ ను ప్రశంసించారు.

## ఆర్థికసాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**

ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వీరబోయిన శివరాములు అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరుపుని అశోక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెడ్ రిబ్బన్ క్లబ్



**జయభేరి, దేవరకొండ :**

ఎంజీయూలో ముగిసిన హెచ్ఐవి పై అవగాహన సదస్సు అప్రమత్తత అవగాహన ఎయిడ్స్ నివారించ వచ్చని డాక్టర్ సుచరిత అన్నారు. ఎంజియూఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై రెండు రోజులుగా జరుగుతున్న శిక్షణలో మంగళవారం తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి బిక్షపతి రావు,తెలంగాణ స్టేట్ ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ నరసింహ గౌడ్, డాక్టర్ సుచరిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్.సుచరిత మాట్లాడుతూ సుఖ వ్యాధులు, హెచ్ఐవి లైంగిక హింసపై విద్యార్థులకు వివరించారు. తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి బిక్షపతి రావు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని బహుమతులను పొందడం జరిగింది. పోస్టర్ ప్రిజెంటేషన్ మొదటి బహుమతి రెహనా, పాటల పోటీలో శైలు, మోనో యాక్షన్ స్కిట్ మొదటి బహుమతి రావడం జరిగింది. వ్యాసరచన పోటీలో రెండవ బహుమతి పొందిన విద్యార్థిని నాగ సంధ్య. ఈ బహుమతులను ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి అందజేయగా ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1ఎ. మీనేశ్వరి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 డాక్టర్ ఏ శ్యామల పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఎం. హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ ఎన్.శ్వేత హర్షం వ్యక్తం చేశారు.




# ఎండకాలం.. కేశాలకు గడ్డుకాలం!

**వేసవి వేడి వాతావరణం.. కేశాలకు తీవ్రమైన హాని కలిగిస్తుంది. వేడివల్ల తలపై తేమ తగ్గుతుంది. ఫలితంగా, రక్త ప్రసరణ నెమ్మదించి.. జుట్టు పొడిబారుతుంది.**

వేసవి వేడి వాతావరణం.. కేశాలకు తీవ్రమైన హాని కలిగిస్తుంది. వేడివల్ల తలపై తేమ తగ్గుతుంది. ఫలితంగా, రక్త ప్రసరణ నెమ్మదించి.. జుట్టు పొడిబారుతుంది. వీటితోపాటు మనకు తెలియకుండానే చేసే మరికొన్ని పనుల వల్ల.. ఎండకాలంలో జుట్టు రాలిపోతుంటుంది. ఈ క్రమంలో వేసవిలో జుట్టుకు హానిచేసే పనులేంటో వివరిస్తున్నారు సౌందర్య నిపుణులు.


ఎండకాలంలో కొందరు ప్రతిరోజూ తలస్నానం చేస్తుంటారు. దీనివల్ల ఉక్కపోత నుంచి ఉపశమనం లభించినా.. జుట్టు ఆరోగ్యం మాత్రం దెబ్బతింటుంది. రోజూ తలస్నానం చేస్తే.. వెంట్రుకలు నిర్జీవంగా మారుతాయి. క్రమంగా రాలిపోతాయి.



తలస్నానం తర్వాత జుట్టు త్వరగా ఆరాలని బ్లో డ్రయర్స్ వాడుతుంటారు. ఇవి జుట్టుకు ఏమాత్రం మంచిదికాదు. ఇక కర్లర్స్, స్ట్రయిటనర్స్ వంటివి వాడటం కూడా జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వీటిలోంచి వెలువడే వేడి.. వెంట్రుకలకు హాని కలిగిస్తుంది. కాబట్టి, జుట్టును మెత్తని టవల్‌తో తుడుచుకుంటూ.. ఉదయపు ఎండలో ఆరబెట్టుకోవడమే మంచిది. ఎక్కువ వేడి జుట్టును బలహీనంగా మారుస్తుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పరిశోధలోనూ తేలింది.

కాలం ఏదైనా.. వెంట్రుకలకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఎందుకంటే, జుట్టులో తేమశాతం ఎక్కువ సమయంపాటు నిలిపి ఉంచడంలో నూనె సమర్థంగా పనిచేస్తుంది. అందుకే, తలస్నానానికి అరగంట ముందు గోరువెచ్చని నూనెతో జుట్టుకు బాగా మసాజ్ చేయాలి. దాంతో.. జుట్టు కుదుళ్లు బలంగా మారుతాయి.

వెంట్రుకలను ఎప్పుడూ ముడివేసి ఉంచడం వల్ల చిక్కులు పడి తెగిపోతాయి. అలాగే, ఈకాలంలో మామూలు దువ్వెన వాడినా.. జుట్టు రాలిపోతుంది. పళ్లు దూరంగా, వెడల్పుగా ఉన్న దువ్వెనలు వాడటం మంచిది.








# సెమీస్‌కు వెళ్లేదెవరో?

**నాలుగు రోజుల క్రితం రావల్పిండిలో కురిసిన వర్షం కారణంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మ్యాచ్ రద్దవడంతో సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకున్న అఫ్గానిస్థాన్.. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందా? లేదా? అన్నది శుక్రవారం తేలనుంది. లీగ్ దశలో ఇంగ్లండ్‌తో జరిగిన హోరాహోరి పోరులో బట్లర్ సేనకు షాకిచ్చి ఆ జట్టును ఇంటికి పంపిన అఫ్గాన్.. నేడు ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది.**

**నేడే ఆస్ట్రేలియా, అఫ్గానిస్థాన్ కీలక పోరు**

నాలుగు రోజుల క్రితం రావల్పిండిలో కురిసిన వర్షం కారణంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మ్యాచ్ రద్దవడంతో సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకున్న అఫ్గానిస్థాన్.. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందా? లేదా? అన్నది శుక్రవారం తేలనుంది. లీగ్ దశలో ఇంగ్లండ్‌తో జరిగిన హోరాహోరి పోరులో బట్లర్ సేనకు షాకిచ్చి ఆ జట్టును ఇంటికి పంపిన అఫ్గాన్.. నేడు ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా సెమీస్ బెర్తును ఖాయం చేసుకునే అవకాశమున్న నేపథ్యంలో మ్యాచ్ రసవత్తరంగా సాగడం ఖాయం. 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాను ఓడించినంత పనిచేసిన అఫ్గాన్.. మ్యాక్స్‌వెల్ పోరాటంతో తలవంచక తప్పలేదు. కానీ స్పిన్‌కు అనుకూలిస్తున్న పాక్ పిచ్‌లపై జట్టునిండా స్పిన్నర్లు కలిగిన అఫ్గాన్.. కంగారూలను కంగారెత్తించి నాటి పరాభవానికి బదులు తీర్చుకోవడమే గాక 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత వరుసగా రెండోసారి ఐసీసీ టోర్నీ సెమీస్ చేరుకోవాలనే పట్టుదలతో ఉంది. స్టార్క్, కమిన్స్, హెజిల్‌వుడ్ లేని ఆసీస్ బౌలింగ్ విభాగం బలహీనంగా ఉంది. తొలి మ్యాచ్‌లో ఆ జట్టు బౌలర్లు ఇంగ్లండ్‌కు 350కు పైగా పరుగులు సమర్పించుకున్నారు. జద్రాన్, గుర్బాజ్, కెప్టెన్ హష్మతుల్లాతో పాటు ఆల్‌రౌండర్లు గుల్బాదిన్, అజ్మతుల్లా, మహ్మద్ నబీ, రషీద్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే కంగారూలకు కంగారు తప్పకపోవచ్చు. ఇక బౌలింగ్‌లో బలహీనంగా ఉన్నప్పటికీ ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో పటిష్టంగా కనిపిస్తోంది. హెడ్, షార్ట్, స్మిత్, లబూషేన్, ఇంగ్లిస్, క్యారీ, మ్యాక్స్‌వెల్ వంటి ప్రపంచ స్థాయి బ్యాటర్లు ఆ జట్టు సొంతం. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి మ్యాచ్ మొదలవుతుంది.



# ఆడపిల్ల పుట్టిందని బాధపడ్డారు

**వదిలేయాలనుకున్నారు చివరికి ఆమె కలెక్టర్ అయింది**

**ఆడపిల్లలను చిన్నచూపు చూసే వ్యక్తిత్వం ఎంతో మందిలో ఉంది. అబ్బాయి కావాలని కోరుకునే తల్లిదండ్రులు ఇంకా ఉన్నారు. అలాంటి తల్లిదండ్రులకు సంజిత జీవితం ఒక చెంపపెట్టు లాంటిది. ఈమె పుట్టగానే ఆడపిల్ల అని తెలిసి ఎంతో బాధపడ్డారు. చివరికి ఆమె ఐఏఎస్‌ఐ తన ఊరికి ఆదర్శంగా నిలిచింది.**

కొడుకు పుడితే ఇంటికి వారసుడు పుట్టాడు అంటారు. అదే ఆడపిల్ల పుడితే 'ఇక్కడ పిల్ల కాదు ఎప్పటికైనా ఎక్కడో దగ్గరికి వెళ్లే పిల్ల' అని అనుకుంటారు. ఇప్పటికీ వారసుడి కోసం వరుస పెట్టి పిల్లల్ని కంటున్న వారి సంఖ్యా తక్కువేమీ లేదు. నిజానికి కొడుకు చేసేది ఏమిటి? కూతురు చేయలేనిది ఏమిటి? అని ఒక్క రోజు కూడా ఆలోచించరు. ఇలాంటి కుటుంబంలోనే పుట్టింది సంజిత మహాపాత్ర.

సంజిత పుట్టగానే తల్లి తండ్రి బాధతో నిట్టూర్చారు. ఆడపిల్ల పుట్టిందా? ఆ పక్కన పడుంటుందిలే అని నిర్లక్ష్యం చేశారు. వారసుడు పుడితే ఎంతో బాగుండు అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. కానీ అప్పుడు వద్దనుకున్నా ఆడపిల్లే ఇప్పుడు ఐఏఎస్ అయ్యింది. తాను పుట్టిన జిల్లాకే మంచి పేరు తెచ్చింది.

**ఆడపిల్ల అయితేనేం?**

కొడుకు పుడితే ఇంటి పేరు నిలబడుతుందని అనుకుంటారు. చదువుకున్న ఆడపిల్లలు కూడా పెళ్లయ్యాక ఇంటి పేరు మార్చుకోవడం లేదని అర్థం చేసుకోరు. తన తల్లి తండ్రి ఇచ్చిన ఇంటి పేరుతోనే ప్రతి అమ్మాయి తన చదువును, ఉద్యోగాలను కొనసాగిస్తున్నారు. అయినా కూడా ఆడపిల్లలంటే వేరే ఇంటి పిల్లల్లాగే చూస్తారు.

సంజిత ఇప్పుడు సుఖవంతమైన జీవితం గడుపుతోంది. భర్త ఆర్బీఐ లో మేనేజర్. ఆమె ఐఏఎస్ అధికారి. ఆమె జీవితాన్ని చూస్తే ఎంతో మంది యువత కుళ్ళుకునేలా ఉంది. కానీ ఒకప్పుడు ఆమె పరిస్థితి వేరు. సంజిత పుట్టగానే ఆరోగ్యంగా పుట్టిందని సంతోషించాల్సిన తల్లిదండ్రులు.. ఆడపిల్ల పుట్టిందని బాధపడ్డారు. పూటకో రెండు ముద్దలు పెడితే పడుంటుందిలే అని పక్కన పెట్టేసారు. అన్ని కష్టాల్లో కూడా సంజిత ఏ రోజు ఏడవలేదు. పూర్తిగా గవర్నమెంట్ స్కూల్లోనే తన చదువును కొనసాగించింది.

**చదువే ప్రపంచం**

ఇంట్లో తనకి విలువ లేదని ఆమెకు చిన్నప్పట్నించి తెలుసు. తాను మంచి జీవితం గడపాలంటే చదువుకోవాల్సిందేనని అర్థం చేసుకుంది. ఆమె చదువుకోవడానికి తల్లిదండ్రులు చేసిన సాయం కన్నా సామాజిక సంస్థలు, ఉపాధ్యాయులు చేసిన సాయమే ఎక్కువ. ఆమె చదువు చాలా వరకు స్కాలర్ షిప్పుల సాయంతోనే కొనసాగింది.

**తల్లిదండ్రులకు ఇల్లు కట్టించి**

ఆమె చదువును చూసి తల్లిదండ్రులు కూడా మారారు. తాము ఎంతగా పట్టించుకోకపోయినా సంజిత అంత పట్టుదలతో చదవడం వారిని కదిలించింది. చివరికి సంజితకు మద్దతుగా నిలిచేందుకు ముందుకొచ్చారు. ఆమెను ఇంజనీరింగ్ చదివేలా చేశారు. మెకానిక్ ఇంజనీరింగ్ లో మెరిట్ మార్కుల తెచ్చుకుంది సంజిత. దీంతో చిన్న వయసులోనే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్ గా ఉద్యోగం వచ్చింది. అంతేకాదు సొంత ఇల్లు లేని తల్లిదండ్రులకు కొడుకులా మారి సొంత ఇల్లు కట్టి ఇచ్చింది. అప్పుడే తెలిసింది ఆమె తల్లిదండ్రులకు కొడుకు అయినా, కూతురైనా ఒకటేనని.

**అయిదోసారి ఐఏఎస్**

కానీ సంజితకు చిన్నప్పుడు నుంచి ఐఏఎస్ అవ్వాలన్నదే కళ. 22 ఏళ్ళకే ఆమె స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం తెచ్చుకుంది. మంచి ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి చేశారు. ఆమె భర్త ఐఏఎస్ అవ్వాలన్న ఆమె కలకు మద్దతునిచ్చాడు. అతని సాయంతో తన ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా సివిల్స్ ఎగ్జామ్స్ పైన దృష్టి పెట్టింది. నాలుగు సార్లు ఆమె విఫలమైంది. కానీ అయిదోసారి ఆమె కష్టానికి ప్రతిఫలం వచ్చింది. ఆమె ఐఏఎస్ కలను నెరవేర్చుకుంది. సంజిత ఐఏఎస్ అవగానే ఆమె ఊర్లో సంజిత తల్లిదండ్రుల పేరు మారు మోగిపోయింది. ఇంత మంచి కూతురుని కన్న మీరెంత అదృష్టవంతులు అంటూ చుట్టుపక్కల వారు వారిని మెచ్చుకున్నారు. ఒకప్పుడు వద్దనుకున్న బిడ్డే... ఇప్పుడు తమకు మంచి పేరు తేవడం ఆ తల్లిదండ్రులకు కళ్ళు చెమ్మగిల్లేలా చేశాయి.

సంజిత తల్లిదండ్రులే కాదు ఆడపిల్లను కన్నా ప్రతి తల్లిదండ్రులు ఒకటే గుర్తుంచుకోవాలి. మీరు మీ కొడుకుకి ఏ విధంగా మద్దతుగా నిలుస్తారో... మీ కూతురికి కూడా అలాగే నిలిచి చూడండి. మీ పేరును, మీ ఇంటి పేరును కూడా పదిమందికి తెలిసేలా చేస్తుంది.

**సంజిత చెల్లి**

సంజిత తర్వాత మళ్లీ మగ బిడ్డ కోసం ఆమె తల్లిదండ్రులు ప్రయత్నించారు. మళ్లీ ఆడబిడ్డే పుట్టింది. ఆమె కూడా సంజితలాగే చదువులో రాణించింది. ప్రస్తుతం బెంగళూరులో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లో మేనేజర్ గా పనిచేస్తోంది. ఇద్దరు కూతుళ్లు మంచి ఉద్యోగాల్లో స్థిరపడడంతో సంజిత తల్లిదండ్రులు ఎంతో ఆనందిస్తున్నారు.


సంజిత తల్లిదండ్రులకు మగ పిల్లలు పుట్టి ఉంటే ఏం సాధించేవారూ... వారి ఆడపిల్లలు అంతకన్నా రెట్టింపు విజయాన్ని సాధించి చూపించారు. ఆడబిడ్డ పుట్టగానే పెదవి విరిచే కన్నా... ఆ ఆడబిడ్డను ఏ ఐపీఎస్ గానూ, ఐఏఎస్ గానో చూడాలని కలలు కనండి. అవి కచ్చితంగా నెరవేరి తీరుతాయి.



# కుబేరుడి ఆగమనం ఆరోజే..

ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రలు పోషిస్తున్న ‘కుబేర’ సినిమా ఓ విశేషాల సమాహారం. టైటిల్ నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న సినిమా ఇది. యువతరానికి నచ్చే కథలతో సినిమాలు చేసే శేఖర్ కమ్ముల.. తమిళ స్టార్ హీరో ధనుష్‌ని మెయిన్‌లీడ్‌గా తీసుకొని సినిమా చేయడం, దానికి తోడు అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తుండటం, ప్రచార చిత్రాల్లో విభిన్నత, శేఖర్ కమ్ముల సినిమాకు దేవిశ్రీ సంగీతం.. ఇవన్నీ సినిమాపై ఆసక్తి పెరగడానికి కారణాలు. అందుకే ‘కుబేర’ విడుదల కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.
వారందరి ఎదురు చూపులకు తెరదించుతూ గురువారం మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా ‘కుబేర’ విడుదల కానుంది. విభిన్నమైన కథాంశంతో నెవర్ బిఫోర్ అనిపించేలా శేఖర్ కమ్ముల ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారని, ధనుష్, నాగార్జున, రష్మిక, జిమ్ సర్భ్ పాత్రలు.. ఆ పాత్రల చుట్టూ తిరిగే కథనం.. ఉద్వేగాలు ఊహలకు అతీతంగా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ సందర్భంగా గురువారం రిలీజ్ డేట్ పోస్టర్‌ని విడుదల చేశారు. సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలనూ ఈ పోస్టర్ ద్వారా మేకర్స్ మరోసారి పరిచయం చేశారు. ఎస్వీసీఎల్ఎల్‌పీ పతాకంపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# అఖండ వేగంతో..



‘అఖండ 2’ను ఎట్టిపరిస్థితుల్లో దసరాకి తీసుకొచ్చేయాలనే కసితో వర్క్ చేస్తున్నారు దర్శకుడు బోయపాటి శ్రీను. దానికి తగ్గట్టే జెట్ వేగంతో షూటింగ్ జరుగుతున్నది. మరోవైపు అంతే వేగంగా పోస్ట్ ప్రొడక్షన్‌ని కూడా కానిచ్చేస్తుండటం విశేషం. ప్రస్తుతం బాలకృష్ణలేని సన్నివేశాలను చిత్రీకరించే పనిలో ఉన్నారు బోయపాటి. మరోవైపు ఏకకాలంలో ఇంటర్వెల్ బ్యాంగ్‌కి సంబంధించిన గ్రాఫిక్ వర్క్ కూడా జరుగుతున్నది. ఇలా షూటింగ్‌తోపాటు నిర్మాణానంతర పనుల్ని కూడా కానిచ్చేస్తుండటం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. బోయపాటి బౌండ్ స్క్రిప్ట్‌తో వెళ్లడమే సినిమా ఇంత వేగంగా పూర్తికావడానికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇందులో కూడా బాలయ్య రెండు పాత్రల్లో కనిపిస్తారు. దుష్టసంహారం అనంతరం వారణాసికి వెళ్లిపోయిన అఖండ రుద్ర సికిందర్ అఘోరా.. మళ్లీ తిరిగి ఎందుకొచ్చాడు? ఎవర్ని రక్షించేందుకు తిరిగొచ్చాడు? ఎవర్ని ఎలా శిక్షించాడు? అనేదే సినిమా కథ. ‘అఖండ’కు నెక్స్ లెవల్లో సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంయుక్త మీనన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి రామ్ ఆచంట్, గోపీచంద్ ఆచంట నిర్మాతలు. తమన్ స్వరాలందిస్తున్నారు. తేజస్విని నందమూరి సమర్పకురాలు.



# వింటేజ్ ఫీల్‌తో నేటి ప్రేమకథ

కథానాయిక అదితిరావు హైదరీ బాలీవుడ్‌లో ఓ ప్రేమకథా చిత్రంలో నటించనుంది. ‘ఓ సాథీ రే’ పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు ఇంతియాజ్ అలీ షోరన్నర్‌గా వ్యవహరించనున్నారు. అరీష్ అలీ దర్శకత్వం వహిస్తారు. అర్జున్ రాంపాల్, అవినాష్ తివారి ప్రధాన పాత్రధారులు. బాలీవుడ్‌లో హృద్యమైన ప్రేమకథా చిత్రాలకు చిరునామాగా ఇంతియాజ్ అలీ పేరు తెచ్చుకున్నారు. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన రాక్‌స్టార్, జబ్ వీ మెట్, లవ్ ఆజ్ కల్ చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. ఈ నేపథ్యంలో తాజా చిత్రం ‘ఓ సాథీ రే’ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ‘గత కాలపు విలువలు, హృదయభావనలతో నడిచే ఆధునిక ప్రేమకథా చిత్రమిది. ఏ మోడరన్ స్టోరీ విత్ వింటేజ్ హార్ట్. మెట్రోపాలిటన్ సిటీలో జరిగే ప్రేమకథగా ఆకట్టుకుంటుంది’ అని ఇంతియాజ్ అలీ చెప్పారు. సీట్ ఫిల్మ్స్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, నెట్‌ఫ్లిక్స్ సంయుక్త భాగస్వామ్యంలో ఈ సినిమా తెరకెక్కనుంది.

# టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్..

పై ఫొటోలో ఉన్న అమ్మాయిని గుర్తు పట్టారా? తెలంగాణకు చెందిన ఈ అమ్మడు హైదరాబాద్‌లోనే చదువుకుంది. ఆ తర్వాత చైనాకు వెళ్లిపోయి అక్కడే ఎంబీబీఎస్ చదువు పూర్తి చేసింది. ఆ తర్వాత చైనాలోని ఒక ఆసుపత్రిలో ఇంటర్న్ డాక్టర్‌గా పని చేసింది. ఆపై ఇండియాకు తిరిగొచ్చి అపోలో ఆస్పత్రిలో ఆరేళ్ల పాటు సేవలందించింది. అయితే చిన్నప్పటి నుంచి నటి కావాలని కలలు కన్న ఆమె మొదట మోడలింగ్ రంగంలో అదృష్టం పరీక్షించుకుంది. మిస్ తెలంగాణ పోటీల్లో విజేతగానూ నిలిచింది. ఆ తర్వాత మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని ఫైనల్స్ వరకు చేరుకుంది. ఇక క్యారెక్టర్ ఆర్టిస్టుగా టాలీవుడ్ లోనూ అడుగు పెట్టింది. ఆపై మెయిన్ లీడ్ లోనూ నటించి అందరి మన్ననలు అందుకుంది. చేతి నిండా సినిమాలతో ఈ నటి ప్రస్తుతం బిజి బిజీగా గడుపుతోంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. మరి పై ఫొటోలో ఉన్న బ్యూటీని గుర్తు పట్టారా? ఆమె మరెవరో కాదు పొలిమేర సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన కామాక్షి భాస్కర్ల. 2022లో ప్రియురాలు అనే సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది కామాక్షి భాస్కర్ల. ఆ తర్వాత ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ (), ‘మా ఊరి పొలిమేర , ‘ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం’, ‘మా ఊరి పోలిమేర2’, ఓం భీమ్ బుష్ తదితర సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే ‘ఝాన్సీ’, ‘సైతాన్’ ‘ధూత’ వంటి సూపర్ హిట్ తెలుగు వెబ్ సిరీసుల్లోనూ కీలక పాత్రలు పోషించింది. కాగా 2018 లో కామాక్షి చాలా బొద్దుగా ఉండేది. అప్పట్లో ఆమె బరువు సుమారు 80 కిలోలు. అయితే అందాల పోటీల 20 కిలోల బరువు తగ్గింది. ఇప్పుడు మరింత అందంగా తయారైందీ ముద్దుగుమ్మ.





# మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న హోల్‌సమ్ మ్యాజికల్ ఎంటర్‌టైనర్ ‘టుక్ టుక్’

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్‌కంటెంట్‌తో రాబోతున్న చిత్రం ‘టుక్‌టుక్’. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు.

చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ” న్యూ ఏజ్ స్టోరీతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని పంచుతుంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే స్కూటర్ కమ్ ఆటో ఎన్నో మ్యాజికల్ పవర్స్‌ను కలిగి ఉంటుంది. అందరూ ఆ వెహికల్ ప్రేమలో పడిపోతారు. దానికి ఓ మంచి రహస్యం కూడా ఉంటుంది. సినిమాలో ఎంతో ఎంటర్‌టైన్‌మెంట్‌ను కూడా పంచుతుంది.
యువతరం నచ్చే అంశాలతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే భావోద్వేగాలు కూడా ఈ చిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే విశ్వాసం వుంది’ అన్నారు.
నిర్మాతలు మాట్లాడుతూ ” సుప్రీత్ సి కృష్ణ దర్శకత్వం వహించిన, “టుక్ టుక్” ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా ఉంటుంది. అసలు కథలో ఆ స్కూటర్ కమ్ ఆటో పాత్ర ఏంటి అనేది సినిమాలో ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో కొనసాగుతుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది. ఈ వేసవికి ప్రేక్షకులకు మంచి వినోదం అందించండానికి మార్చి 21న మా టుక్ టుక్ రెడీ అవుతోంది’ అన్నారు. సంతు ఓంకార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి హార్ధిక్ శ్రీకుమార్ సినిమాటోగ్రఫీ అందించారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com